## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

వనపర్తి, అక్టోబర్ 24: రాష్ట్ర ఎన్నికల ప్రచార నేపథ్యంలో చేపట్టిన సీఎం కేసీఆర్ సభ ఈనెల 26వతేదీన వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు జిల్లా, నియోజకవర్గంలోని రైతాంగం, ప్రజలు, బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రతిఒక్క పెద్దఎత్తున్న కదిలిరావాలని, వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలని మంత్రి కోరారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి



శ్రీరంగాపూర్ సమావేశంలో మాట్లాడుతున్న గట్టు యాదవ్

శ్రీరంగాపురం, అక్టోబర్ 24 : ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈనెల 26న నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సూచన మేరకు బీఆర్‌ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టుయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వనపర్తి నియోజకవర్గంలో ఇంతవరకు అభ్యర్థి దొరకడం లేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో మంత్రి చేసిన అభివృద్ధే బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తుందన్నారు. గత 60 ఏండ్లుగా తెలంగాణ అభివృద్ధిని అణిచివేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటుతోనే సమాధానం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, ఎంపీపీ గాయత్రి, సింగిల్ విండో చైర్మన్ జగన్నాథనాయుడు, వైస్‌ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, నరేశ్‌నాయుడు, పాల్గొన్నా రు.

## శ్రీశైలంలో ముగిసిన దసరా ఉత్సవాలు

- నిజరూప అలంకరణలో భ్రమరాంబదేవి
- యాగశాలలో శాస్త్రోక్తంగా పూర్ణాహుతి

శ్రీశైలం, అక్టోబర్ 24: శ్రీశైల మహాక్షేత్రంలో దసరా నవరాత్రులు వైభవంగా ముగిశాయి. దేవీ నవరాత్రుల్లో పదిరోజులు వివిధ అలంకారాల్లో దర్శనమిచ్చిన శ్రీశైల భ్రమరాంబదేవి ఆఖరి రోజు నిజరూప అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు జరిపే షోడశోపచార క్రతువుల్లో భాగంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, చండీయాగం, రుద్రయాగం పూర్ణాహుతి, త్రిశూల స్నానం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులతో చతుర్వేద పారాయణంతో వేదనీరాజనం చేశారు. సాయంత్రం అలంకార మండపంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహంచి నందివాహన సేవలో ఆలయ ప్రాకారోత్సవాన్ని ఘనంగా జరిపించారు. అదేవిధంగా ప్రధానాలయంలో ఈశాన్యప్రాంతంలో ఉండే శమీ వృక్షం వద్ద సాంప్రదాయ పూజలు చేశారు. శమీపూజలో పాల్గొనడంతో కష్టాలు నశించి సకలు శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసించి శమీపత్రాలను ప్రసాదంగా స్వీకరించారని ప్రధాన అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఈవోతోపాటు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఈఈ రామకృష్ణ, ఏసీ వెంకటేశ్వర్లు ఏఈవోలు ఫణిధర్ ప్రసాద్, మోహన్, హరిదాస్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### పుష్కరిణిలో కనులపండుగగా తెప్పోత్సవసేవ

దసరా మహోత్సవాల్లో భాగంగా ఆఖరిరోజు రాత్రి ప్రాకారోత్సవం అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రధాన గోపురం గుండా లయపుష్కరిణి వద్ద ప్రత్యేకాలంకరణ చేసిన తెప్పపై ఆసీనుల జేసి పుష్పార్చన చేశారు. ఈవో పెద్దిరాజు ఆధ్వర్యంలో జరిగిన తెప్పోత్సవం కనులపండుగగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు, మ్యూజికల్ ఎఫెక్ట్ ఎల్‌ఈడీ, సౌండ్‌సిస్టమ్‌తో పుష్కరిణిలో విహరించే భ్రమరాంబ, మల్లికార్జున స్వామిరిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.



శ్రీశైలంలో తెప్పోత్సవ సేవ

# ఘనంగా విజయదశమి ఉత్సవాలు

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 24: విజయదశమిని పురస్కరించుకొని సోమవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పండుగ రోజు మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భా గంగా తొమ్మిదిరోజుల పాటు పూజలందుకున్న అమ్మవారు చివరిరోజు గంగమ్మ ఒడికి చేరుకున్నారు. యు వకులు, చిన్నారులు, గ్రామాల్లో అమ్మవారిని ప్రత్యేక పూజలతో నిమజ్జనానికి తరలించారు. అదేవిధంగా శమీవృక్షం వద్దకు ప్రజలు వెళ్లి పూజలు చేసి శమీఆకుతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కుమ్మరి గేరి ఆంజనేయస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీసేవ నిర్వహించారు.

### రావణ దహనకాండలో పాల్గొన్న ప్రమోద్‌రెడ్డి

విజయదశమిని పురస్కరించుకొని ప్రతిఏడాది మండల కేంద్రంలో రావణ దహనకాండ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ ఏడాది నిర్వహించిన దహనకాండలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా దసరా ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో..

గోపాల్‌పేట, అక్టోబర్ 24 : ఉమ్మడి మం డలంలో విజయ దశమి పండుగను సోమవా రం ఆయా గ్రామస్తులు ఘనంగా జరుపు కొన్నారు. సాయంత్రం గ్రామస్తులంతా ఊ రేగింపుగా శమీవృక్షం వద్దకు వెళ్లి పూజలు చేశారు. ఒకరికొకరు శమీ ఆకు పెట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు దళిత, ముస్లిం వాడల్లోని వారికి శమీ ఆకు పెట్టి పండు గ శుభాకాంక్షలు తెలిపా రు. ఎంపీపీలు అడ్డాకుల సం ధ్య, సేనాపతి, జెడ్పీటీసీలు మంద భార్గవి, బొర్ల భీమ య్య,



ఖిల్లాలో నిర్వహించిన రావణ దహనకాండలో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి

సింగిల్ విండో చైర్మన్ రఘుయాదవ్, వైస్ చైర్మ గువ్వల రాములు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, నారాయణరెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు గాజుల కో దండం, రఘురామారావు మహిళా కమిటీ అధ్యక్షురాళ్లు జనుంపల్లి అనురాధ, శశికళ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, అక్టోబర్ 24: మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో విజయదశ మి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించు కున్నారు. ఆయా గ్రామాల్లో ఆలయాల్లో పూజలు నిర్వహించి శమీ చెట్టు వద్దకు వెళ్లి పూజలు చేసి శమీ ఆకుతో ఒకరికొకరు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### దళితవాడలో దసరా వేడుకలు

పెద్దమందడి, అక్టోబర్ 24: మండల కేంద్రంలోని దళితవాడలో సోమవారం సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సేనాపతిల ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దళితవాడలోని నాయకులు, యువకులు, చిన్నారులను అప్యాయంగా పలుకరించి శమీపెట్టి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు దళితవాడలో దసరా ఉత్సవాలను నిర్వహించుకున్నట్లు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పల్లె సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వా మి, బాలనాగన్న, రాములు, అధికార ప్రతినిధి సింగిరెడ్డి కురుమూర్తి, కొమ్ము బ్రహ్మం, ఆంజనేయులు, గోవింద, మైబు , కృష్ణయ్య, కురుమూర్తి, కృష్ణ, ఆంజనేయులు సాగర్ పాల్గొన్నారు.

### శ్రీరంగాపూరం మండలంలో..

శ్రీరంగాపురం, అక్టోబర్ 24: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు దసరా పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీరంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శమీ ఆకులతో ఒకరినొకరు పలకరించుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాయత్రి మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



పాల్కెపహాడ్‌లో దళిత వాడలోని వారికి శమీ ఆకు పెట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



పెద్దమందడి దళితవాడలో శమీ ఆకు పెట్టి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



పెద్దమందడిలో విజయదశమిని పురస్కరించుకొని శమీ వృక్షం వద్దకు వెళ్తున్న గ్రామస్తులు

## ప్రజాధరణకలిగిననాయకుడు
# మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్
- పండుగపూట బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

వనపర్తి, అక్టోబర్ 24: నియోజకవర్గంలో పదేండ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజాధరణ పొందిన ఏకైక నాయకుడు వ్యవసా శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఒక్కడేనని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని దళిత వాడలో బీఆర్‌ఎస్ నాయకులు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గట్టు యాదవ్ మాట్లాడుతూ.. ఈ పదేండ్లలో మంత్రి నిరంజన్‌రెడ్డి నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మార్చారని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకు వనపర్తి రాష్ట్రస్థాయిలో నిలిచిపోయేలా అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డికి మరోసారి మద్దతిచ్చి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమేశ్ గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, పరంజ్యోతి, విజయ్‌కుమార్, జహంగీర్, రమేశ్, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దళిత వాడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## నేడు బొడ్రాయి మహోత్సవ పూజలు

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 24: మండల కేంద్రంలో ఈ నెల 23 నుంచి నిర్వహిస్తున్న మూడో బొడ్రాయి వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ వెంకటరమణ తెలిపారు. రెండుచోట్ల బజారు హనుమాండ్ల ఆలయం, కుమ్మరి గేరి హనుమాండ్ల ఆలయాల్లో వేద పండితులతో హోమాలు ప్రారంభించి పూర్ణాహుతి నిర్వహిస్తారని చెప్పారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చివరిసారి జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.

## బాబాయిని చంపిన ప్రబుద్ధుడు

కొత్తకోట, అక్టోబర్ 24 : సొంత బాబాయిని నీటిలో ముంచి చంపిన ఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామకిష్టపురం గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఉప్పరి చిన్న బాలన్న (65), తన అన్న కుమారుడు రవికి రూ.40వేలు అప్పుగా ఇచ్చాడు. ఇచ్చిన అప్పును తిరిగి ఇవ్వాలని అడగా ఇది దృష్టిలో పెట్టుకొని మంగళవారం మధ్యాహ్నం తనకు అప్పు ఇవ్వలేదని, ఇచ్చినట్లు ఉంటే చెరువులో మునిగి చెప్పాలని ఊర చెరువు వద్దకు తీసుకెళ్లాడు. చిన్న బాలన్నను రవితోపాటు ఉమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు చెరువులోకి తీసుకెళ్లి మూడు, నాలుగు సార్లు ముంచి తీవ్రంగా కొట్టారు. దీంతో బాలన్న మృతిచెందడంతో రవి మృత దేహాన్ని ఆటోలో తీసుకొచ్చి ఇంటి ముందు పడేసి వెళ్లిపోయాడు. కొడలు చంద్రకళ మామ మృతి చెందాడని గుర్తించి, గ్రామ పెద్దలకు తెలిపింది. ఈ విషయాన్ని పెద్దలు పోలీసులకు సమాచారం ఇవవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వనపర్తి దవాఖాన లోని మర్చురీ తరలించారు. కోడలు చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.